కవి సమ్రాట్

# నోరి నరసింహ శాస్త్రి

రచనలు

2

# నాటికలు
# పద్యగేయ నాటికలు

ఎమెస్కో

# నాటికలు

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | తేనె తెట్టె | 7-22 |
| 2. | పతంగయాత్ర | 23-46 |
| 3. | స్వయంవరము | 47-58 |
| 4. | సర్ప సత్రము | 59-102 |
| 5. | శబ్ద వేధి | 103-130 |
| 6. | ఖేమాభిక్షుని | 131-164 |
| 7. | శ్రీ వీర రుద్రమ | 165-194 |
| 8. | రత్నోపహారము | 195-222 |
| 9. | గురుత్రయము | 223-228 |
| 10. | మహిషాసుర మర్దనము | 229-234 |
| 11. | పేదరాసి పెద్దమ్మ | 235-256 |

# తేనె తెట్టె

**ప్రదేశము : ఉద్యానవనం**

తేనెటీగల 'జుం జుం' నాదం నిరంతరంగా తెరలోనుంచి మొదటి నుంచి చివరదాకా వినబడుతూ ఉంటుంది. ఆ 'జుం జుం' నాదమే నాటికలో పాటలకూ, వచనాలకూ ఆధార శ్రుతిగా ఉంటుంది.

**తెరలో గంధర్వులు**

ఓహో మానవులారా — జుం జుం జుం జుం
మోహావేశం బేమో — జుం జుం జుం జుం
మీ కేమైనా ఎరుకా? — జుం జుం

కంతుని పిలుపున కుబ్బి వ
సంతం బర్పణ చేసే
తెం పది ఎందరి కుంది? — జుం జుం

ప్రియ తొలి కవుగిటి చొక్కన
మయి మరి మరి కను దెరువని
కామోన్మాదము కలదా? — జుం జుం

విష కుసుమంబులనే మధు
చషకంబులుగా మార్చే
చుంబన భేదము తెలుసా? — జుం జుం

జుం జుమ్మను మధుకర
మంజుల నాద మ్మర్థము
విన దలచినచో వినండి. — జుం జుం

తెర ఎత్తగనే పెద్ద తేనెతెట్టెమీద గుడ్లు పెట్టవలసిన గదిముందు తేనెటీగలరాణి చనిపోయి పడి ఉంటుంది. దానిమీదనూ, చుట్టూ తేనెటీగలు మూగి ఉంటవి.

**౧వ తేనెటీగ** : గది తయారయ్యిందమ్మా!

**౨ తే. ఈ** : రాణి గుడ్లు పెట్టే గది ఇది!

**౩ తే. ఈ** : అయ్యో, తల్లికి అలుపు వచ్చిందే, నిద్రపోతున్నట్లున్నది!